Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

జానపాడు.

సంపుటము 19 { 1928 సం॥ మార్చి నెల. } సంచిక 12

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	రు 10 0 0	చందాదారులకు	3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్షస్వాములవారు, నారాయణపేట.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, దుబ్బాక.
౩ బాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాడవరం.
౪ రామసింగుగారు- నెల్లుట్లపాపురసంస్థానముల మేనేజరు- నెల్లుట్ల.
౫ శ్రీమద్వెంకట శేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాదుర్గసంస్థానము.

పో ష కు లు.

౧ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, విశాఖపట్టణంజిల్లా.
౨ ఎనమండ్ర లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బె:
౩ రాజా వెంకటాద్రప్పారావు, బహదరుగారు, వుయ్యూరుయెస్టేటు.
౪ రాజామంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౫ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౬ శ్రీరామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౭ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౮ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౯ టి. లక్ష్మణసింగుగారు, జోనగాం
౧౦ నెల్లుట్ల నరసింహారావుగారు, జోనగాం
౧౧ రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె.
౧౨ పేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.
౧౩ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు
౧౪ పిళుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౫ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, పాకాల.
౧౬ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూరు
౧౭ కొత్వాల్ వెంకటేశ్వరరావుగారు, సంగెం
౧౮ లింగాల రంగారెడ్డి, దేశముఖు, గణపురం,

స హా యు లు.

౧ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౨ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ
౩ కుంటపల్లి రామారావుగారు, సంగెం.
౪ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల
౬ రంగావఝ్ఝల రంగయ్యగారు, నర్సారావుపేట
౭ నారాయణరావుగారు, దాతారుపల్లె

అభినవసరస్వతి

సంపుటము ౧౯ { జానపాడు
ప్రభవ సం॥ ఫాల్గునమాసము } సంచిక ౧౨

బాల్యవివాహ నిషేధశాసనము.

సనాతన ధర్మపరాయణులారా? మేల్కొనుడు.

మన మితరుల కపకారము చేయుట లేదుగదా. మన కితరు లేల యుపకారము చేసెదరు? అని మీరు తలంపకుడు. ఇట్టి అల్ప హృదయులే నేడు పలువురు తటస్థించినారు. విదేశ విద్యాధ్యయనము చేతను, తత్సహవాసము చేతను, వికృతమస్తిష్కులయిన వర్ణసంకరా మోదకులు కొందఱు తామేమో దేశమునకు స్వారాజ్యము తెచ్చి పెట్టెదమని పామరజనుల కొందఱ జేర్చుకొని సనాతనధర్మ విధ్వంసకములగు విషయములను తా మాచరించుటతో తృప్తినందక ఈ కష్ట కాలమునందుకూడ సనాతనధర్మమును శ్రద్ధతో నాచరించువారలను కూడ బలాత్కారముగ ధర్మభ్రష్టుల జేయించ ప్రయత్నించుచున్నారు. కనుక—

బాల్యవివాహ నిషేధ చట్టము

అనుపేర నొక చట్టమును ఇండియా శాసననిర్మాణసభయందు "రాయసాహేబు హరవిలాసరాయి" యను నాతడు (౧౫-౯-౨౭) యందు ప్రవేశపెట్టెను. బాలికలకు ౧౨- లోపల పెండ్లి యొనర్చిన ప్రభుత్వమువారు శిక్షింపవలయునని శాసనాభిప్రాయము. వివాహాది సంస్కారములు మతవిషయములుగా సనాతనధర్మపరాయణులచేత

అంగీకరింపబడి యున్నవి. వాని నాచరించుటయందు తాత్కాలికముగ తమకు కలిగెడి సౌకర్యముకంటె శాస్త్రానుమోదమునే వారు యెక్కువగా పరిగణింతురు. తదితర మతస్థుల కింత నిర్బంధము లేదు. నాగరికాగ్రగణ్యులని మనము భావించెడి విదేశీయులలో అత్యుచ్చజాతులందిప్పుడాచరణమునందున్న వివాహాది నియమములకంటె మన భరతఖండమునందు మిక్కిలి తక్కువగా పరిగణింపఁబడు జాతులవారు ఆచరించెడి వివాహములే కొంతవరకు నియమబద్ధముగ నుండును.

ఇట్టిస్థితిలో ఆసేతుహిమాచలము ఏకగ్రీవముగ శాస్త్రీయమని పరిగణింపఁబడి ఆచరింపబడుచున్న వివాహవిధిని నిషేధించు చట్టమును వర్ణసంకరామోదకులగువారలు ఇండియా శాసనసభయందు ప్రవేశపెట్టుటయు దీని విషయమున ప్రజాభిప్రాయమును కనుగొనుట కవకాశ మొసంగకయే ఉపసంఘముయొక్క ఆలోచనకు పంపుటయు చూడ మన మతాచారసౌష్ఠవముల రూపుమాపుటయందు ప్రభుత్వమువారికిగూడ గాఢమగు అభిమానమున్నటుల తోచుచున్నది. ప్రభుత్వమువారీవిషయమును స్పష్టముగ తెలిపెదరుగాక.

ఈవిషయమునుగూర్చి తమ యనుకూలాభిప్రాయమును తెలిపిన కొందఱు పత్రికాసంపాదకులు మతవిషయమయి ప్రభుత్వమువారు జోక్యము కలిగించుకొనుచున్నప్పుడు పూర్వము పూర్వాచారపరాయణులు గగ్గోలు పడుచుండిరనియు అట్టిది యీపర్యాయము కనబడలేదనియు సూచించుచు ఈశాసన మందఱకు హితమయిన దనుటకు తీవ్రమయిన ప్రతికూలాందోళనము లేకపోవుటయే సూచకమను అభిప్రాయము గనబఱచుచున్నారు కాని అటుల తలంచుట పొరబాటు.

౧. పూర్వకాలమునందు ధూమపాన, సురాపానములాచరించువారలు పెద్దలగాంచిన సిగ్గుపడుచుండెడివారు. ఇప్పుడు క్లబ్బులు

మున్నగు సర్వప్రదేశములందు శిష్టాచారముగా పలువురు నిర్భయము గా వాని నాచరించుచున్నంతమాత్రమున అవి పవిత్రములగునా ?

౨. పూర్వకాలమునందు అగ్రజాతిస్త్రీగాని పురుషుడుగాని ఇంద్రియలోలురయి నీచజాతులవారితో అహారవిహారములందు సంబంధము కలుగఁ జేసికొన్నయెడల గతమునకు వగచుచు నలుగురిలో తల యెత్తి తిరుగుటకు సిగ్గుపడుచుండెడివారు. ఇప్పు డట్టివారు నిర్భయులయి చరించుటయేగాక మీరుమిక్కిలి మీరందఱు మావలెనే విహరించుడు, ఇట్లొనర్చిన హిందూమహమ్మదీయబ్రాహ్మణబ్రాహ్మణేతర, సమ్మేళనము దృఢపడును, ఐకమత్యమును కలుగఁజేయును, అని రచ్చకెక్కి ఉపన్యాసములచుకూడ వేలగొట్టుచున్నారుగదా. అంతమాత్రమున అది దూష్యము కాకపోవునా ?

3. ఇట్లెన్నియో విషయములిప్పుడు సంఘమునందచ్చటచ్చట కళంకములవలె గనంబడుచున్నవి. ప్రబలప్రతికూలాందోళనము లేనంత మాత్రముచేత పైవిషయములు సంఘక్షేమాధాయకము లెట్లుగావో అట్లే మతాచారభ్రష్టులగు వారలు శాసనసభలందు తెచ్చుచున్న ఇట్టి అశాస్త్రీయ శాసనములసంగతి తెలియక మతాచారపరాయణు లుపేక్షించినమాత్రమున ఇయ్యవి పవిత్రములగునా ?

ఆ యాగ్రామములవారి శాసనము విషయమయి తమ వ్యతిరేకాభిప్రాయమును ఇండియాశాసననిర్మాణసభకు డిల్లీకి తెలిపెదరుగాక.

పుష్పగిరిపీఠము.

కళ్యానందస్వామిచర్య.

పూర్వాశ్రమమున యనమండ్ర నరసింహశాస్త్రిగారనుపేర బిలువబడుచుండి తర్వాత కాకరపర్తి విరూపాక్షపీఠమున కధిపతులుగ నుండినవా రాకస్మికముగ కలరావల్ల గోదావరిజిల్లాలో కాలధర్మము జెందినందున ఏనుగలమహాల్ నం స్తవ్యులును పూర్వాశ్రమమున రాణీ చైనులనబడెడి బోధానందస్వామివారు తత్పీఠమును కొందరు లౌకికుల సహాయమున స్వీకరింపగలిగి పిమ్మట రాజమహేంద్రపరకళాశాలనుంచి వెడలగొట్టబడిన విద్యార్థియగు కళ్యానందస్వామి యనువారిని కొంత కాలము యువపీఠాధిపతిగ నేర్పరిచి తమ పీఠమును సరియైనస్థితిలో నుంచక తుదకు 4 సంవత్సరములక్రిందట బోధానందస్వామి విశ్రాంతి పుచ్చుకొనుచు కళ్యానందస్వామికి నాపీఠమును వప్పగించిరి. అంతట కళ్యానందస్వామి విరూపాక్షపీఠమునునది శృంగేరి హంపీవిరూపాక్ష పీఠముల కాదిపీఠమనియు పుష్పగిరిపీఠముపై తమ కధికారముగలదని కల్పించుకొని కొన్ని కరపత్రములను గుంటూరు తెనాలిపురంబులనుండి ప్రచురింపచేసి పత్రికలలో కొన్ని బిరుదములను తగిలించుకొని వ్యవహరింప ప్రారంభించి ప్రతిపీఠముతో కజ్జాకు కాలుదువ్వుచు కొందరు శిష్యులను వశపరచుకొని యిష్టమువచ్చినటుల సంచరించుచు పుష్పగిరి పీఠాధిపతులు సక్రమమైనవారుగారని దూషణలకు దిగి యంతటితో దృప్తిచెందక రివిన్యూఇన్స్పెక్టరుగనుండి గుంటూరుప్రాంతముల సన్యసించిన తల్లావఝుల గంగాధరశాస్త్రిగారికి పరానందనామకరణమొనర్చి వారిని పుష్పగిరిపీఠాధిపతినిగా తాము నియమించినటుల కళ్యానందస్వామి కొంతనటన జరుపగా పరానందస్వామి సంగతిసందర్భము

లను దెలసికొని వెంటనే గురువుగారినుండి చీలి తమ కివ్వబడిన సేతి బీరకాయ పీచు దానను త్యజించినటుల గురువుగారి కెదురుకవసచిరి. ఇటుల కొంతకాలము గడచినమీదట పుష్పగిరిస్వామిమీద వ్యవహార కాండకై దేవాదాయసంఘమువద్దను ఇతర ఉద్యోగస్థులవద్దను కొన్ని ప్రయత్నములు జరిపి అవి నిష్ఫలమైనమీదట కేతవరపు సుబ్బయ్య గారను నిన్నమొన్నటివరకు కోర్టుల వ్యవహారములలో తిరుగుచుండిన వారు సన్యసించి సత్యానందనామమును స్వీకరింప వారిని ప్రోత్స హించి వారముదినముల క్రిందట శనివారము షష్ఠీదినమున సత్యానంద స్వామికి పుష్పగిరిపీఠాధిపతినిగా చేయుచున్నటుల కళ్యానందస్వామి ప్రచురించి ఆప్రకారము కొంతతంతు జరిపినటుల దెలియుచున్నది. పీఠా ధిపతులందు లక్ష్యముబోవుచున్న ఈకాలమున పీఠాధిపతులమని జెప్పుచు లౌకికులకన్న నెక్కువచిక్కులలో తగులుకొనుచున్న వీరిని జూచిన చింత గలుగకమానదు—పుష్పగిరిపీఠాధిపతులు ప్రస్తుతము నైజాంరాష్ట్రములో సంచారము చేయుచున్నారు. గుంటూరు నెల్లూ రుమండలములలో వారిదివరకు సంచారము చేసి ప్రజలయొక్క మన్న నకు బాత్రులైయుండిరి. ఇంతవరకు బోధానందస్వామి కాకరపర్తిపీఠ ము నధిష్ఠించినప్పటి సందర్భములను వారు పీఠము నెటుల నుంచినది గుర్తెఱిగిన కృష్ణాగోదావరిమొదలగు ప్రాంతములవారు వారి నెవ్విధ ముగజూచినది పిమ్మట వారిశిష్యులగు కళ్యానందస్వామి కెట్టిగురుభా వము ఈప్రాంతములలో గలదో లోకవిదితము. విరూపాక్షపీఠమునకు సంబంధములేని గుంటూరు తెనాలి మొదలగుచోట్ల కళ్యానందస్వామి కాలక్షేపముచేయుచు తాను దూరకంతలేదుగాని మెడ కొకడోలన్న టుల తమపీఠస్థితి యధోగతిలోనుండగ తమయాధిపత్యమునే షెక్కెం ద్రఁడంగీకరించకుండుతరి శృంగేరిపీఠము తమకు లోబడినదని పుష్పగిరి పీఠమునకు దా మధిపతుల మని ఏవో వెఱ్ఱిమొఱ్ఱిబిరుదములను తగి లించుకొని లౌకికవర్గములో దిగి ప్రగల్భములతోను పరనిందతోను

కాలమును గడపుచు సత్యానందునకు పట్టాభిషేకముచేయుట చూడ నూరకుండిన వీరిపని మితిమీరునటుల దోచుచున్నది. కాబట్టి పుష్పగిరి పీఠాధిపతు లూరకుండగ కళ్యానందు లితరుల కాపట్టముగట్టినటుల ప్రకటించుట నుపేక్షింపజనదని వారుచేయుపని గర్హింపదగినదని జను వరులు తెలిసికొందురుగాక. ఈమధ్య ఒకడు డిల్లికోటలో పాదుషా తక్తుమీద కూర్చుని తానే పాదుషానని అన్నవానికి కళ్యానందస్వామి ప్రేరణమున పుష్పగిరిపీఠాధిపతి ననుకొను సత్యానందస్వామికి భేద మిసుమంతయైన లేదు. తాము స్వయముగా గుంటూరు బెజవాడ మొదలగు స్థలముల కేగినప్పుడు తమ నెవ్వరు పాటింపకుండుట తెలిసి యుండియు తమశిష్యులైన సత్యానందుని యాజ్ఞ చెల్లవలెననుట స్వయ ముగ వెల్లి కొంచెము మజ్జిగనడిగిన లేవని కసరికొట్టిన ఇంటికి వెళ్ళి వారికే తిరిగి శేరు పెరుగు పంపమని చీటి బంపినటులను, పగలు చెయ్యి పట్టి లాగిన రానివారికి రాత్రి కనుసంజ్ఞ చేసినటుల నున్నది–లోకము లో దుష్ప్రచారము చేయుచు ప్రజలను మోసపుచ్చుట కెక్కువ అవకాశము సన్యాసులకు గలదుగనుక వారు లౌకికవృత్తి నవలంబించి మత్సరముపూని సంచరించుచో అట్టివారిచర్యలను ఖండించి వారి స్థితిని వారికెఱుకపరచుట ముఖ్యావసరము – పరానందస్వామిగాని సత్యానందస్వామిగాని వేయిపుటములు వేసినను పుష్పగిరిపీఠాధిపతులు కాజాలరు. అట్టి నియామకమున కధికారిగ ప్రజలను మోసబుచ్చు కళ్యానందస్వామియొక్క చరిత్రను తత్పీఠచరిత్రను ప్రజలు దెలిసికొని జాగ్రతతో సంచరించెదరుగాక. పుష్పగిరిపీఠాధిపతు లిప్పుడు నైజాం రాష్ట్రమున సంచారము చేయుచున్నందున వారు త్వరలో మనప్రాంత ములకు తిరిగిరాగలరనియు ఈలోపల తెలియనివారు సత్యానంద కళ్యానందస్వాముల మోసకృత్యములను ప్రకటనలను పాటింపకుండు దుగాక యని కోరుచున్నాను.

భక్తాగ్రేసరులు.

—:O.—

౧ మొదటివారు బ్రహ్మశ్రీ బలజపల్లి రామమూర్తిశాస్త్రిగారు. వీరు వెలనాటిశాఖీయులైన వైదికబ్రాహ్మణులు. వీరిపూర్వికులు కృష్ణాతీరవాసులు అయినను వీరుమాత్రము గంజాంమండలమందలి శ్రీకాకుళమునందును, ఇపుడు గోదావరి మండలమున కాకినాడయందును తరచుగ నుందురు. బాల్యమునందు కొలదిగ నింగ్లీషువిద్య నభ్యసించి యటుపిమ్మట కాశీనగరమునకుబోయి సంస్కృతమున గొంత పాండిత్యమును సంపాదించి, ప్రస్థానత్రయపఠనమును జేసి, వేదాంత శాస్త్రమున అనేకరహస్యములను దెలిసికొనిరి. వీరికి శ్రీభాగవత రామాయణాది గ్రంథములయందు విశేషాభిమానము గలదు. బహ్వార్ద్రహృదయులు భగవన్నామోచ్చారణమాత్రముననే నరులు కలియుగమున తరింతురను నమ్మకముగలవారు. ఎచటికి బోయినను బహుజనుల నాకర్షించి, వారికి భగవన్నామోచ్చారణమాహాత్మ్యమును బోధించి వారిచే హరిభజనమును జేయింతురు. "గోవింద రాంరాం గోపాల హరిహరి" యనుటయందు వీరి కెక్కుడు ప్రీతి. అందుచే వీరు "గోవింద రాంరాం గారు" అను నామమున జనులకు దెలియబడుచు కాకినాడ ప్రాంతములయందున్నారు. వీరి దర్శనమే భక్తినిగలుగ జేయునని వేరుగ జెప్పనక్కర లేదు.

౨ రెండవవారు బ్రహ్మశ్రీ ముష్టి సూర్యనారాయణశాస్త్రిగారు. వీరు వెలనాటిశాఖీయులగు వైదికబ్రాహ్మణులు. హారితసగోత్రికులు. పూర్వపు గోదావరీమండలమున గోస్తనీతీరమున "ఉండి" గ్రామసమీపవాస్తవ్యులు. వీరు గొప్పఉపాసకులు. చిన్నతనముననే కాశికిబోయి గంగాతీరమున తపస్సు జేసి, కొంతకాలమునకు నీ దేశ

మునకు మరలివచ్చిరి. వీరు సర్వదా భగవంతుని దీనబంధువని యారాధించెదరు. " దీనబంధూ ! " అని దేవుని బిలుచుచుందురు. వీరితండ్రిగారు గాయత్రీమంత్రానుష్ఠానమును విశేషించి చేసినవారు. కాన వారిని " గాయత్రీమాత " గారని జనులు పిలుతురు. వీరును " దీనబంధు " వను ప్రసిద్ధనామమున దెలియబడుచు గోదావరీమండలమున నున్నవారు.

3. మూడవవారు కృష్ణా గోదావరీమండలములయందు సుప్రసిద్ధులగు బ్రహ్మశ్రీ మల్లాది వెంకటసుబ్బారాయశాస్త్రిగారు. వెలనాటిశాఖీయులగు వైదికబ్రాహ్మణులు. హారితసగోత్రకులు. వీరితండ్రిగారు గుంటూరునందు చాలకాలము నివసించియుండిరి. తండ్రిగారు ఆంధ్రగీర్వాణములయందు పురాణములను జెప్పుచు శ్రోతలచే బహుగౌరవమున బోషింపబడుచుండెడివారు. వీరాంధ్రమున ననేకగ్రంథముల జదివి, పెద్దలవలన ననేక రహస్యార్థములను గ్రహించినవారు. భక్తి వీరికి చిన్నతనమునుండియు నున్న సహజతత్త్వము. వీరి పినతండ్రిగారివలన కొన్ని యోగరహస్యములను గ్రహించినవారు. కొలదికాలముమాత్రము రిజిస్ట్రేషను డిపార్టుమెంటునం దుద్యోగమున నుండిరి. అనంతరము తమకాలము నంతటిని హరిసేవయందే వినియోగించుచు సంతతభగవన్నామసంకీర్తనము గావించుచు స్వార్జితపితురార్జితద్రవ్యము నంతటిని శ్రీమంగళగిరి లక్ష్మీనృసింహస్వామివారి కర్పించిరి. అందుచే వీరికి " శ్రీహరిదాసు " అను నామము వాడుకలోనికి వచ్చెను. వీరి యాజమాన్యమున రమారమి నూటయెనిమిది హరిభజన సప్తాహములయిన నైయుండవచ్చును.

సత్యవాది హరిదాసు వ్యాసనిరాసము.

———:O:———

(కోటీశ్వరరావు కృష్ణారావులు ప్రవేశింతురు)

కృష్ణా:— కోటీశ్వరరావుగారూ ! ఈమధ్య మీకు పత్రికలయం దెక్కువ యభిరుచిగలిగినట్లున్నది; యెప్పుడు జూచిన నేదో యొక పత్రికఁ జదువుచునేయుందురు ?

కోటీ:— పోయినదండీ ఆ విశ్రాంతి—ఇపుడు మతియొకపత్రికయన్న నాకు తలదిరుగును. "దేశబంధు" మంచిస్థితిలో నున్నదని వాడుకపడుటచే తెప్పించి చూచుచున్నాను — ముఖ్యముగా పత్రికాపఠనము మంచిదేకాని క్రొత్తగా మన మధ్యదేశమున నందును పల్లెకొంపలలో జేరి పరువులిడు పత్రికాధిపతుల బడాయీలు వింతగానుండును, సుడీ.

కృష్ణా:— అదియేమి ఈవిధముగ శెలవిచ్చుచున్నారు ?

కోటీ:— ఏమున్నది ? శాస్త్ర నలుగురు బాగుబాగనుసరికి, యోగసాధకుని దృష్టిప్రసారమువలె కన్నులు కడనెత్తినఁజేరి లేనిపోని పిచ్చిగొడవలన్నియు పత్రికలయం దిమిడించి పాఠకులహృదయముల కలతజెందించుటకై వారిమనము లుద్రేకించునని తలంచెదను.

కృష్ణా:— ఇంతకు మీ రీదేశబంధువునం దేమేని విపరీతము గమనించితిరా ?

కోటీ:— అనగా పత్రికాప్రచార మూడిగా కొన్నటివఱకు బాగుగానే యుండియున్నది. ఈ ఆశ్వయుజ కార్తీకములనుండి ఈ "దేశబంధు" వను రసాలసాలమున కొక డాంబికపు సత్యవాది వ్యాస

మను విషకీటకము దగులుకొనియున్నది. అందువలన నెప్పు డేవేళ విరిగిపడునో? "దూషక స్సర్వచండాలః" యను నట్లు ధర్మదూషకులగు వ్యాసకర్తల వ్యాసములను గాంచి భ్రమించి ప్రకటించి స్వీయగౌరవలోపమును గాంచు టటు లుండ పత్రికాపతనహేతుభూతులగువారి సహవాసమున తాము నియమించుకొనిన నియమములకు తామే భంగపడి హాస్యాస్పదులగుచుందురు — ఆఁ! మఱచితిని? మీరు గూడ హరిదాసుగారే కాదండీ? ఇదిగో! ఈ "హరిదాసు" వ్యాసమును చూడండి. (పత్రిక నిచ్చును)

కృష్ణా:— (పత్రిక నందుకొని) "దేశబంధు" "మాసపత్రిక" సంపుటము—౨—సంచిక—౫—ప్రభవాశ్వయుజ పూర్ణిమ.

కోటీ.— మొదట నా పత్రికానియమముల జదివి—పిదప పదుమూడవ పుట జూడండి.

కృష్ణా:— "౧—మాపత్రికకు బంపబడు వ్యాసములు—సర్వజనసమ్మతమును దేశహితముగ నుండవలయును ... "౫ పరస్పరకలహాస్పదములగు మతవిషయము లిందు జేర్పబడవు" సరి—ఆద్యంతములు శ్రావ్యములే— (పేజీలు దిప్పుచు) "హరిదాసు" "సత్యవాది" ఇదియేమి? హరిదాసు సత్యవాదియా? లేక సత్యవాదియే హరిదాసుగారా?

కోటీ:— అబ్బె? కాదండీ! ఈ "హరిదాసు" వ్యాసమును రచించిన మనిషి సత్యవాదియట.

కృష్ణా:— కలియుగమున సత్యవాదుల కేమికొఱత— (చదువుచు) బలే! బలే! అపరహరిశ్చంద్రుడే! కాని ఈ "హరిదాసు" నాటకమునం దీ కునికిపాట్ల నారయ్యను ప్రగల్భపు గోపాల్ రావుగార్లను ప్రవేశపెట్టి తన్ముఖోద్గతముగ స్వపాండితీపటిమ జూపదలచినట్లున్నాడు—

కోటీ:– దానికి కారణము వేరేమియు లేదు. వ్యాసకర్తయుబోలె వారికిని హరిదాసులు బోధించు సద్విషయములు బోధపడక పోయినను తమబోటి పరదూషణపరాయణులకు శాస్త్రీయగు టకై ప్రబోధించు నితిహాసములందు నభిరుచి లేకపోయినను తాదృశపామరకోటు లానందమొందుటకు చెప్పుచుందురేమో యనియైన సంతృప్తినొందని యరసికజనమూర్ధన్యులని వారి నిం దిమిడ్చియున్నాడు.

కృష్ణా:– అటులనా ? నిజము–నిజము—"శ్లో॥ న వేత్తియోయస్య గుణ ప్రకర్షమ్। స తస్య నిందాం సతతం కరోతి। యథా కిరాతీ కరి కుంభదేశే। ముక్తాం పరిత్యజ్య విభర్తి గుంజాం" ॥ ఎవని కే విషయమునందు ప్రవేశముకలుగదో యాతడా విషయము నెల్లపుడు నిందించుచునేయుండును. కిరాతకాంత మౌక్తికము లకు గల వెలను గురితింపలేక గురిగింజలహారములను ధరించు నట్లు అజ్ఞుడగువాడు గుణముల కానందింపక దోషములుమాత్ర ము తప్పక గ్రహించుచుండును.

కోటీ:— అంతేకాదు–మఱియు నొక్కని శేషము. హిందూస్థానికుడగు నొక కవి యిట్లు చెప్పియున్నాఁడు :— "చతురనకీ బాత బాతమోంబాత్ – జోకేలేకీ ఖంబమోంపాత పాతమోంపాత్ । దుర్జనకీఘూతఘూతమోంఘూత్ । జోగధేకీలాంధలాధమోంలాథ్" ఇందు సజ్జనదుర్జనులభావములు తేటపడును. సరసుడగు సజ్జ నుడు ప్రతివాదికి సుంతయైనను సంధినొసంగక తన నిరర్గళ వాక్సుధారసధారానిమగ్నుని గావించి జనానందదాయకు డగును. ఎట్లు కదళికాతరుశాఖయందు నిరంతరాయముగ పొరలువచ్చుచుండునో యట్లే ! ఇక దుర్జనుడో తొాదలచిన దుర్వ్యవసాయము ముగియువఱకు నెదుటివాని సమాధాన

మును ద్రోసివుచ్చుచు నొకటిపై యొక ఘాతుకకృత్య మొనరించుచునే యుండును-దీనికి రావభ ముపమానముగ గైకొనినాడు.

కృష్ణా:- (పత్రిక జదువుచు) ఓహో! వీరి కిప్పుడు కునికిపాట్లు శమించి దాసుగారి బంగారుపతకములపై దృష్టిపడినట్లున్నది. ఎట్లెట్లు? "ఈకొన వెఱ్ఱిసన్న్యాసులకు" "నిరక్షరకుక్షులకు" "యీగ్రామ్యభాషాప్రావీణ్యులకు" అహాహా! ఏమిలౌకికజ్ఞాన మేమి స్వచ్ఛభాషాప్రావీణ్యత! కోటీశ్వరరావుగారూ! మనసత్యవాది యీరావుద్వయము నింత వెఱ్ఱివేంగళప్పలుగా జేసినా డేమి? అయ్యయో! హరిదాసునకు తా నుద్బోధించువిషయము సకలజనవిదితమగుటకు దేశకాలపాత్రతల ననుసరించి సమయానుకూలభాషను వాడుకొనవలసివచ్చునను మాటయైన వీరికి బోధపడనట్లు వక్కాణింప జేసినాడు — పోనిండు వీరిచేత నుచ్చరింపజేసిన భాష యైన స్వచ్ఛభాషామతల్లియైన బాగుగా నుండెడిది. "సాఫుగా" "సూటిగా" "తమాషాగా" "షేక్‌హాండులిచ్చుకొను" వను నీవిధములగు మాటలవలన వీరే మొదట గ్రామ్యభాషకుగూడ సంబంధించని సంకరభాషాప్రావీణ్యులగుచున్నారు.

కోటీ:- ఏదీ! ఆవాక్యములు తుదముట్ట జదువుడు.

కృష్ణా:- "ఈగ్రామ్యభాషాప్రావీణ్యులకు స్వర్ణపతకము లేసభలో లభించును?"

కోటీ:- ఇట్లనుటవలన విమర్శకు డప్పుడు ద్వంద్వావస్థయందున్నా డనుకొనవలయునా?

కృష్ణా:- అంతేకాదు! విమర్శకున కేదో విచారణీయాంశముగూడ తటస్థించినట్లున్నది. "పండితహరిదాసులకో చెప్ప నవసరము లేదు." పండితహరిదాసు లెవరు? డాంబికమునకై శుష్క—

వేదాంతములఁ జెప్పుచు విగతభర్తృకల వలలఁ జిక్కి వారల కడ ధనములాగి చేయించుకొనిన సింగపుమోముకడెంబుల పేరిటి బంగారుగోట్లు ధరించి తారులాడువారలో? అటుగాకున్నఁ బరనారీ పరిగ్రహణకారణసంప్రాప్త పాదరక్షాప్రయోగముల కోర్వక పల్లెకొంపలలోనికిఁ బరువులిడు పండితచక్రవర్తులో? అదియుగాకున్న దూరప్రదేశములందు ధనికులపంచ జేరి నెలలకొలదిగ రామాయణభారతములపేరిటి శాస్త్రములొనర్చి బాగుగ లేదన్నను భాగ్యమబ్బినఁ జాలునని పలుమారులు ప్రార్థింప వారిచ్చిన డబ్బువలన జేయించుకొనిన హరిముఖకంకణవిరాజిత హస్తులో? మఱియు నింకెట్టివారలో ఆవిషయమేమియు చర్చింపక సూచాయగా పండితహరిదాసులకని మాత్రమే నుడువజేసినాడు—ఔరా! స్వర్ణపతకములు బహుమానమందిన హరిదాసులెల్లరు "గ్రామ్యభాషాప్రావీణ్యులు" నిరక్షరకుక్షులు, లౌకికజ్ఞానశూన్యులైన పండితహరిదాసులకు గూడ నచ్చటచ్చట స్వర్ణపతకములు బహుమానములైనట్లును వారును సాంగీకారముగ గ్రహించి యభినందించినట్లు వినుచున్నారము చూచుచున్నారము. ఇచ్చట "పండిత" యను విశేషబిరుదమును ధరించి మోసగించువారిని మేము "హరిదాసు" డను నామకరణ మొనర్చి దూషించుట దోషము గావున—హరిదాసుడనుచు వారికి పండితపామరత్వనిరూపణ మొనర్చు మన సత్యవాదికే యాఫల మర్హము. కోటీశ్వరరావుగారూ! సవిమర్శనముగా యోచించిన నీసత్యవాదికి వారు మేనమామలో బావమఱందులో? అంతియేగాక నీతడు గూడ హరిదాసనామము వహించి దానికి తగు బుద్ధికుశలత లేక నచ్చటికేగినను గౌరవ మొందజాలక నిపుడేదో యొక శ్రోత్రబేరమునఁ దిగి యీపెట్టెవ్రాతలకు గడగినట్లున్నది.

కోటీ:— ముందువర్ణనమేమో చూడండి.

కృష్ణా:— "వీరికి సంస్కృతాంధ్ర విభక్తిజ్ఞానాలు బొత్తిగాలేవు" బాగు ! బాగు ! చూచితిరా? హరిదాసులకు సంస్కృతాంధ్ర విభక్తిజ్ఞానాలు బొత్తిగాలేవని నిందించిన వీరిజ్ఞానము " కొసవెఱ్ఱిసన్యాసు లనుటలో తేటపడునుగదా? ఇంకెంతకాలమో సదాచార్యకటాక్షమును సంపాదింపఁ బ్రయత్నపడవలశిన వీరికిప్పుడే యింతమిడిసిపా టెందులకు ?

కోటీ:— వారివ్రాత లిట్లున్నవి. సజ్జననిందావిషయమున వీరిని మొదటి తరగతివారిగా నెన్నుకొనవలసియున్నది.

కృష్ణా:— ఏమేమీ ? " చిత్తల్ వాద్యము నీళ్ళలో మునిగిపోవువాడు గిజగిజగొట్టుకొన్నట్లు పక్షవాతమో పాండురోగమో రహస్యముగా నున్నదనుకో " ఏమివర్ణనమిది ? రామ రామ గోపాలరాయా ! నీవివేక మిట్లువెలుగుచున్న దేమి ? నిజముగా నీకు బధిరత్వమా ? అసహనరోగమా ? అశక్తదుర్జనత్వమా ? — నిన్ననిన లాభమేమి ? ఇంతటియరసికశిఖామణి నింతటి రాగతాళజ్ఞానవిహీను, నింతటి పుచ్ఛవిషాణశూన్యమగు పశువును నిన్ని "హరిదాసు" విమర్శారంగమున ప్రవేశపెట్టిన మాసత్యవాది బుద్ధికుశలత కాశ్చర్యపడవలసియున్నది.

కోటీ:— ఇంతమాత్రమే కాదండోయి ! ఇంతటి వివేకశాలి ఇంతటి లోకజ్ఞశేఖరుడు ఇంతటి సంగీతరసజ్ఞుడు నగు మన నామమాత్ర సత్యవాదిగారు "దేశబంధు" కార్తీకమాసపూర్ణిమ" సంపుటము—౨—సంచిక—౬— పదునెనిమిదవ పుటయందు " నే నందరినో గాయకుల్ని ఆంగ్లేయజంత్రవిద్యావిశారదుల్ని చూచాను గాని ఆ సోయగం రాదు " అని నుడివియున్నాడు—నిజముగా నీతని " హరిదాసు " వ్యాసము నెవరైన జూచినచో నా

యాంగ్లేయజంత్రవిద్యావిశారదుల చరణధూళినైన వాఘ్రాణించుటకు శక్తిచాలదని గేలిగొట్టుదురనియైన సిగ్గునొందని వాడుగా నున్నాడు_కాలవిపరీతము—పైవర్ణన మేమి ?

కృష్ణా:– (చూచుచు) మఱేమియుండును ? కామిలారోగగ్రస్తునకు జగమంతయు వర్ణభేదముగ నగుపడునట్లు హరిదాసులకడ నుండు తమ్ములపుఁబెట్టియలు " మంగలవాని కత్తులపొదుల వలె " హరిదాసు లెల్లరు రోగగ్రస్తులుగా నగుపడుచున్నారట. పాప మేమిచేయ మన్నారు ? యీపరనిందాపైత్యరోగమునకు పండితసేవామహౌషధి నెచ్చటనైన సంపాదించుకొనిన బాగు పడును–అపు డీత డీపత్రికలయందు తనవ్యాసములను ప్రకటింపఁ జేసికొనినను బాగుగనేయుండును. ఇంతవరకు వ్రాసిన వ్రాతల కిపు డుపసంహారములుగాఁబోలు నీముందువాక్యములు.

కోటీ:– ఆ వాక్యములందలి విశేషములేమి ?

కృష్ణా:– " పారమార్థికబుద్ధితో విచారించిన హరికథ నిశ్చయముగా మంచిదే " యట.

కోటీ:– ఓహో ! ఇంతవరకు పామరబుద్ధితోనున్న గోపాలరావుగారి వాక్యముగాఁబోలు నిది.

కృష్ణా:– " హరికథను నిందించు పాపాత్ము కెవడు ? హరిదాసులు మాత్రము దురభ్యాసకులు_దుష్ప్రవర్తకులు" అయ్యయ్యో ? మఱల గోతిలోబడుచున్నాడు. హరికి దాసుడును జగద్ధితప్రబోధకుడు నగువానిని హరిదాసు డనుట సమంజసము_ శాస్త్రసమ్మతము. అట్టి హరిదాసనామమున నింతటిదూషణ వ్రాసి ప్రకటింప జేసికొనిన తన యవిచారమునకు బుద్ధిసెప్పుకొనని మనసత్యవాదికి మనీషు లేమి గతులుఁజూపెదరో బోధపడదు.

కోటీ:— అది యట్లుండనిందు—చూచితిరా ? దేశహితమునకని విజ్ఞాన ప్రదమునకని ప్రచారమొనరింపబడు పత్రికామతల్లులయం దిట్టి భగవద్భక్తదూషణవ్యాసములు పచ్చిబూతుపాటలు ప్రకటింపబడుట జూడ కాలవిపరీతమా ? కలిపురుషుని కఠోరశాసనమా ? పేరులకుమాత్ర మెచ్చుట జూచినను దేశబంధువులే ? సంఘసంస్కర్తలే ! సత్యవాదులే !

కృష్ణా:— ఐన నిందుకు పత్రికామతల్లిమాత్ర మేమిసేయును ? తల్లి తనకుగల సంతానమున కొంతభాగము దుష్టమైనను వాత్సల్యమున సహించి భరించునుగాదా ?

కోటీ:— ఇదియేటిమాట ? ఏకాదశినాటి మరణము మోక్షమనిన నీతకొయ్యలలో బడుటయా ? ఇదియంతయు పక్షపాతమతులును బంధువిరోధులు నగు కొందర పత్రికాధిపతుల యవిచారమే కారణము. ఇట్టి గుణము లుండుట పత్రికాపతన హేతువను మాట జ్ఞాపక ముంచుకొనకుండుట యంతకన్న ముఖ్యకారణము.

కృష్ణా:— ఏమో పోనిండు ! ఇకముందైన నిట్టి భగవద్భక్తదూషణ వ్యాసములు నిరర్థప్రశంసలు తమపత్రికలయందు ప్రకటించుకొను పత్రికాధిపతుల మానంబులు పరివర్తన మొనరించుటకై మనము భగవంతుని నుతింపవలసియున్నది.

(లోపల ధ్వని)

కోటీ:— ఏ మానినాదము ?

కృష్ణా:— ఓహో ! మఱచితిమి—నేడు భగవంతునకు దీపావళీపండుగ సంబంధమగు సేవ గాబోలు వచ్చుచున్నది. దర్శింప బోవుదము రండు.

కోటీ:— మంచిది — మంచిది—

(నిష్క్రమింతురు)

పూర్వాధునికాంధ్రవైద్యులు.

" శరీరమాద్యం ఖలు ధర్మసాధనం " అని యున్నది. యిట్టి శరీరమును సదా రక్షించుకొనుటకు వైద్యము కావలసియున్నదీ— అందుననే " వైద్యోనారాయణోహరిః " అని వ్రాసియున్నారు. పంచ భూతాత్మకమైన దేహము—త్వగ్మాంసమేదో మజ్జాసృగ్యుక్తమగు నీశరీరము సదా బహురోగభూయిష్టమైన దని వేరుగఁ జెప్పవలసియున్నదా? కావుననే " పూర్వజన్మకృతంపాపం వ్యాధిరూపేణబాధతే. తచ్ఛాంతిరౌషధైఃదానైః । కృతహోమజపాదిభిః " అని వ్రాయబడినది. కావున శరీరమునకు రోగములు కలుగుటయు తగిన చికిత్సలు సౌషధాదులచే తచ్ఛాంతి యొనర్చుటయు లోకాచారమై యున్నది. కావున ముఖ్యముగా దేహారోగ్యమునకు మూలకారణమగు వైద్యము—సర్వశాస్త్రములకును శిరోమణియైనట్లు గన్పించుచున్నది. కనుకనే "వైద్యం సర్వానవద్యం విబినుతశరణం ప్రాణసంప్రీణనాయ " శ్రేష్ఠమైన వైద్యము ప్రాణరక్షణాధారమైనది కావున యది చేయదగును. " ఔషధాదులచే రోగనిర్మూలము చేయువాడు వైద్యుడు, భిషక్కు అనిపేరు— అట్టి వైద్యుని లక్షణము.

శ్లో॥ గురోరధీతాఖిలవైద్యవిద్యఃపీయూషపాణిః కుశలఃక్రియాసు గతస్పృహో ధైర్యధరః కృపాళుః సిద్ధోధికారీ భిష గీదృశస్స్యాత్ ॥ అనగా కులక్రమాగతులగు గురువులవలన సకలవైద్యశాస్త్రముల నభ్యసించినవాడును; యేదియిచ్చినను రోగశాంతిఁగలుగఁ జేయునట్టి యమృతహస్తముగలవాడును; దేశకాలపాత్రానుగుణంబుగా రోగం

బుల నెఱింగి చికిత్సలఁ జేయుటయందు మిగుల నేర్పరితనము గలవాడును కేవలధనముకొఱకే వైద్యము చేయఁబూనక ద్రవ్యాపేక్ష లేనివాడును మిక్కిలి ధైర్యవంతుడును దీనులకు రోగులయందు సదా దయ గలవాడును నైయుండువాడే వైద్యుడు. అతడే ప్రాణులకు రోగచికిత్స జేయుట కర్హుడు. అని చికిత్సాసారములో వ్రాసియున్నారు. కాబట్టి పూర్వకాలమున మనయాంధ్రులలో నిట్టి గుణములుకల మహావైద్యులుండెడివారు. వారు వారిజ్ఞానమువలననేగాక ప్రాణుల స్వరమును బట్టికూడ రోగనిదానంబును గుర్తించి రోగశాంతి నొనర్చుచుండెడివారు. వీరే రాజవైద్యులు. "పుష్పమునకు వ్రాసిన యౌషధపు వాసన నాఘ్రాణించునంతమాత్రముననే మహారాజులకు సులభముగా మలమూత్రవిసర్జనఁ గలుగఁ జేయుచుండునట్టివారు పూర్వమం దుండెడివారని మనము వినుచున్నాము. వారలు జీవులను రోగములనుండి నివృత్తిజేయుట కర్హులై యుండెడివారు. లోహాదుల శుద్ధులను—వంగనాగాదుల—భస్మములును—పూగీఫలపాకాది లేహ్యములును, ఖజలీ యౌషధములు, వంటౌషధములు, కషాయములు రసాయనములు మున్నగునవి యెల్ల జేయుటయందు మిగుల నైపుణ్యము వహించి సకల రోగనిర్మూలకారులై కీర్తి వహించి యుండెడివారు. ఇట్టి మహనీయులను, దైవస్వరూపులను, ప్రాణప్రదాయకులను, "వైద్యోనారాయణోహరిః" యని స్మరించుట, తగదా. న్యాయముగాదా: పూర్వము, మన యాంధ్రులలో నిట్టి ఘనవైద్యు లుండెడివారు.

ఇక నిప్పటి యాంధ్రవైద్యులలో సాధారణముగా పై నుదహరింపబడిన లక్షణములు గన్పట్టవు. రోగనిదానంబన నేమో వారెరుంగరు. ఓషధీగుణంబుల గ్రహింపరు. ఔషధముల జేయునేర్పు బడయరు.

లోహాదులకు శుద్ధియే చేయరు. నాడీపరీక్ష యనలే యక్కఱలేదు. అంతయు మోళీవైద్యమే గాన్పించుచున్నది.

శ్లో॥ మిథ్యాషధైర్భ్రాంతమృషాకషాయైః। రసహ్యాతేహైరయథార్థ తైలైః । వైద్యాఇమేవంచితరుగ్ణవర్గాః । పిచండభాండం పరిపూర యంతి.

"సత్యములుగాని ఔషధములు అబద్ధములగు కషాయములు-అసత్యములగు లేహములు-నిజముకాని తైలములు తయారుచేసి దుష్ట వైద్యులు రోగుల వంచించి యుదరపూరణ గావించుచున్నారు" అని యర్థము.

శ్లో॥ న ధాతోర్విజ్ఞానం నచ పరిచయో వైద్యకనయే
న రోగాణాం తత్త్వావగతి రపి నో వస్తుగుణధీః
తథాప్యేతే వైద్యాఇతి తరళయంతో జడజనాన్
అసూన్మృత్యోర్భృత్యాఇవ వసు హరంతే గదజుషాం॥

(విశ్వగుణాదర్శము)

"ధాతుపరీక్ష తెలియదు, వైద్యవిషయము లెఱుంగరు, రోగనిదాన మెఱుంగరు. వస్తువుల గుణాగుణంబుల నెఱుంగరు, అయినను మేమే వైద్యులమని, తెలియని ప్రజలను మోహపెట్టి మృత్యుదేవత భృత్యులవలె ప్రాణములనేగాక వారి ధనంబులఁగూడ హరించుచున్నారు" అని చెప్పబడుచున్నది చూచితిరా. యెంతఘోరకృత్యమో! యిదిగాక యాధునికవైద్యులు చరకము, బసవరాజీయము, వైద్య

చింతామణి, వస్తుగుణదీపిక, బాహటము, సుశ్రుతము, మాధవనిదానము, నాడీపరీక్ష, ధన్వంతరినిఘంటు, వైద్యరహస్యము, యోగచింతామణి మున్నగు నింకా యేయే గ్రంధములు, పూర్వికులు వైద్యమును గురించి రచియించియుండిరో వారివారి యనుభవవైద్యమును వ్రాసియుండిరో, వాటినెల్ల గురుశుశ్రూషచే గ్రహించిన పిమ్మట వైద్యము చేయఁబూనవలసియున్నది. యిప్పటి వా రటుల నభ్యసించుట లేదు. అభ్యసించనియెడల తమ మోళీవైద్యమును మానుకొనుట మంచిది.

ధర్మామేటరు దొరికిన పిమ్మట మరింత నాడీపరీక్ష యెదుగంటి నదిగదా! యెవనికేని జ్వరమువచ్చినదనగనే తేరగావచ్చినదని ధర్మామేటరు దెచ్చి, రోగికి నోటిలోనో? లేక చంకలోనో? బెట్టి యే 104 గో. యే 106 రు డిగ్రీలో వచ్చినదనుటయే కాని అది జ్వరమా! యే జ్వరము. పైత్యజ్వరమా! శ్లేష్మజ్వరమా! వాతజ్వరమా! లేక శ్లేష్మపుడుకా! పైత్యకాకయా! యను రోగనిదానమే లేదుగదా!

అదిగాక కొందరు నేటీవుడాక్టర్లనిపించుకొనుటకై కాబోలు. పాశ్చాత్యసాంప్రదాయములను గ్రహించి మన హిందూప్రజలకు వైద్యము చేయుచున్నారు. మన శాస్త్రము లోని రోగనామములు ప్రయోగింపక నూతనఫక్కీగా క్రొత్తక్రొత్తగా వచ్చికాని యింగ్లీషు పదములతో "యినపలంజాజీవరు" అనియు మున్నగు మాటలు పల్కుచు జ్వరములో నన్నము పెట్టుట. వాతములో సోడాబుడ్డి నొసంగుట అతిసారములో సీనాపానకము నిడుట శ్లేష్మపుడుకునకు సూతికాభరణప్రయోగము చేయుట. ఇట్లున్నది—ఆహా! యెటువంటి వైద్యశిఖామణులు—యెటువంటి భిషగ్వరులు బయలుదేరుచున్నారు. ఇది దేశదౌర్భాగ్యమా యేమి. క్రమము లేదు. పద్ధతి లేను. తీరిక గలవా

రెల్లరు వైద్యులే. చదువులేని తెలుకుల దూదేకుల తురక మంగలి చాకలి మాలమాదిగ చచ్చుటజంగము లెల్లరును వైద్యము చేయు చున్నారు. వీర లెల్ల రవలంబించుటనుబట్టియే గాబోలు " వైద్యులిల పంక్తికి నర్భూలుగారు భూవరా! " అని చెప్పుట తటస్థించినది—

ఆ॥ వె॥ దేవుడాన మునుపు దేశాన కొకకవి। యిప్పుడూరనూర నింటనింట
వైద్యురార్గు రేద్గు రెనమండ్రు తొమ్మండ్రు। పదుగు రేసి కవులు
పద్మనాభ॥ " యని యొకరు వ్రాసియున్నారు. యీపద్య
మిపుడు వైద్యుల కన్వయించినచో బాగుండును— యేలనన.

కవి యెన్నివిధములుగ నలంకారములను మార్చి, స్వభావ విరుద్ధముగా నెన్ని వర్ణించి చెప్పినను, మేడలు ఆకాశము నంటుచున్నవి. ఏనుగులు తొండముతో సూర్యబింబమును పద్మమనుకొని లాగుచున్నవి. సూర్యచంద్రులు మేడల కిటికీలనుండి దూరిపోవుచున్నారు. యీ మొదలుగా కవి యసంగత కావ్యరచనచేత నలంకార రసగ్రహణ పారీణులకు సంతసము గల్గినగల్గనోపు—అటుల కానివారలకు నవ్వు వచ్చు నంతేకాని ప్రాణభంగ మెంతమాత్రమును గలుగదు. ఇక నిప్పటి వైద్యుల పరంపరలచే, దేశకాలపాత్రానభిజ్ఞతవలన నొనరింపంబడు చున్న భేషజములవల్ల నన్యాయముగా నెందరికో ప్రాణభంగము తటస్థము గలుగుచున్నదని గ్రహింతురుగాక. పాశ్చాత్త్యుల పానాహార విహారాదులకును, వారల వైద్యమునకును, మన పానాహార విహారాదులకును, మనవైద్యమునకును చాల వ్యత్యాస మున్నది. కావుననే వారివైద్యములో వా రెప్పుడును లంఘనము సేయింపరు. మనము జ్వరమునందు తప్పక లంఘనము సేయించవలసి యున్నది. వారు విషజ్వర మంద్రైనను విరేచనముల కౌషధ మొసంగెదరు; మనము పచ్చి

మంచినీరైన నోసంగళ సన్నిపాతభైరవి వాతవిధ్వంసి మున్నగు చాల వేడిచేయు నౌషధములను ప్రయోగింతుము. దాని వలననే మనదేశ స్థల రోగములు కుదురుచున్నవి. అదియునుంగాక, క్రమముగా వృద్ధాప్యము గలిగి కాలధర్మము నొందుటగాక, యిప్పటివారి వైద్యము లోపముననే, పలుచోట్ల పలువురు నిష్కారణముగా తమ ప్రాణములను గోల్పోయినట్లు వినుచున్నారము. కావున నాధునిక వైద్యు లెల్లరును, దేశాభ్యుదయమునకు ముఖ్యకారకులై "శరీర మాద్యంఖలు ధర్మసాధనం" అను నట్లందరి శరీరములను రక్షించుటకై తోడ్పడి యనుభవ సిద్ధులగు గురువుల దరి శుశ్రూషచేసి శాస్త్ర మభ్యసించి "వైద్యో నారాయణోహరిః" అను వాక్యమును సత్యముచేయుటకై యత్నించి

శ్లో॥ యోగీ స్వదేహతత్వజ్ఞః । పండితః శాస్త్రచింతకః।
అన్యరోగం విజానాతి । పరకాయప్రవేశవిత్ ॥

"వైద్యుడు దేహతత్వశాస్త్రమును, పదార్థగుణశాస్త్రమును, యోగశాస్త్రము, అనుమాపకశాస్త్రము నభ్యసించి తన దేహము వలెనే పరదేహములను భావించి పరకాయ ప్రవేశముచేత పరశరీర తత్వ మెరుంగునట్లు రోగశరీర తత్వమును గ్రహించునని తెలిసికొని" పైని జెప్పబడిన సర్వసద్వైద్యలక్షణములకు లక్ష్యభూతులై కేవలధనాశాపరవశులుగాక సకల భూతదయగలిగి, వైద్యలోపముచే దేశంబును పాడుజేయుచున్న యిప్పటి యకాలమరణంబను పెనుభూతంబును మన దేశంబున నిర్మూలముజేసి దేశము నుద్ధరింతురుగాక.

సర్వే జనాః సుఖినో భవంతు !

— సాంబుని దీర్ఘయాత్రకుఁ బంపుచుఁ గృష్ణాదులు దుఃఖించుట. —

సీ॥ కొడుకా! యటంచు వాపోని యేడ్చుచుం బ్రేమఁ దరలిరి తోడ్తోడఁ దల్లులెల్ల,
రరిగెదా వెనువెంట నశ్రుపూర్ణాక్షుఁడై యుండుచు దేవకీనందనుండు,
దిగులు దెల్పఁగఁజాలు దీనాననంబుతో ననుగమించెనుదమ్మ నలరువిల్తుఁ,
డక్లిలశంకమై నదలించు చందఱఁ గదియనే గొఁగుమారుఁ గాముపాలుఁ,
డట్లు చాలదూర మరుగుచో నాతని ప్రసువు జాంబవతి తెరరివిధమున
విధిని దూఱిదూఱి విలపించుచుం బట్టి బిట్టుకౌఁగలించి యిట్టులనియె. ౨౫౯

ఆ॥ "హా! హతాశనైతి-దేహంబు వాసితి-మంద భాగ్యనైతి మతిచెయునేను,
ఏకపుత్రనైన నాకీవిపద్దశ యనుభవింపవలసె నక్కటకట!" ౨౬౦

వ॥ అని యిట్లు విలపించు నాయమంగని వాసుదేవుఁడు ౨౬౧

కం॥ "తల విరియఁబోసికొని కనుకొలఁకుల నీరంబునింపి కుయ్యాడెదేమే
లలిఁ బయనమైన సుతునకు జలజాక్షి! యమంగళంబు సంపాదింపన్. ౨౬౨

తే॥ కుష్ఠమును బాపుకొని నీదుకొడుకు మరలఁ దీర్థయాత్రాఫలంబును దీసికొనుచు
వచ్చు నీయంతికమున కోవనజగంధి! యేలయేడ్చెద వుఱకుండు మింకనీవు"

వ॥ అని చెప్పుచుండుటయు యానంబునుండి డిగ్గి సాంబుండు త్వరితంబుగం
దల్లికడకరిగి యొరఁగి నవ్వుచు ౨౬౪

ఆ॥ "తీర్థయాత్రఁజేసి తిరిగి శీఘ్రంబుగా నరుగుదెంచువాఁడ నంబ! నేను,
అస్మదర్థముగను వ్యర్థంబుగానీవు ఖేదపడకుమమ్మ కేలుమోడ్తు" ౨౬౫

వ॥ అని వాక్రుచ్చుటయు జాంబవతి ౨౬౬

కం॥ "పులులుం బిశాచములు నిను బలిమిని బాధింపకుండఁ బవలును రేయున్
బలువూనికఁ బాలించుత వల వనదేవతలు గాఢమగు ననుకంపన్. ౨౬౭

సీ॥ తావకశీర్షంబు గోవిందుఁ డోముత-వ ధుసూదనుఁడు గ్రీవ మనుచుఁగాతఁ,
గేలుదోయిని హృషీకేశుండు కాచుత-దైత్యనాశనుఁడు హృత్థ్సలి నిలుచుతఁ,
బుండరీకాక్షుండు పోషించుతన్ గర్భ-మురయుత శ్రీగదాధరుఁడు కటిని-
జానువుల్ కృష్ణుండు తాను రక్షించుత-ధరణీధరుం డేలుతం బదంబు"
లని కరంబున స్పృశియించి యంగములను గ్రుచ్చికౌఁగిట శిరమునూర్కొని కరంబు
పనిచి తనయుని శుద్ధాంతజనముతోడ మరలె నిట్టూర్పులన్ విడుచు చురగమట్లు.

వ॥ భగవంతుండైన కృష్ణుండును హలాయుధాద్యఖిల పుత్ర పౌత్ర మిత్ర యాదవ
పురస్సరంబుగా నశ్రుపూర్ణేక్షణుండును నతిదీనవదనుండును నై యాత్మీయనగరంబు

ప్రవేశించె. సాంబుండు ద్వారకనుండి బయలువెడలి యంబరీషప్రతిష్ఠితుండై యఖిల జంతువుల యఘంబు లడంచుచు హరియుండిన సింధుసాగరసంగమంబుఁ జేరనరిగి స్నాతుండై శార్ఙ్గి నర్చించి ద్విజదీనాంధకృపణాదులకు వస్త్రరత్నాద్యనేకదానంబు లొనరించి త్రిరాత్రంబులుండి వృషభాశ్రమంబునకుం జని యటఁగూడ యథాపూర్వంబుగా నన్నియు నిర్వర్తించి మెల మెల్లఁ బుష్కరాదితీర్థంబులం గ్రుంకుచుఁ బోయి పోయి సప్తమీభానువాసరంబున స్వపితృసూచితుండగు కుమారార్కయుఁ దర్శించి పూజించి ఫలహస్తుండై ప్రదక్షిణంబు లాచరించుచు సూర్యగాయత్రి జపియించుటయుఁ గుష్ఠంబు నష్టమయ్యె. నంత నెనిమిదివేల గుఱ్ఱంబులను నాలునూఱుల రథంబులను మూఁడునూఱుల యేనుంగులను నైదు గ్రామంబులను ననేక రత్నంబులను నాగరుల కర్పించి గృహంబునకుఁ బోయె. నీసాంబోపాఖ్యానంబుఁ జదివినను విన్నను వానివంశంబునఁ గుష్ఠరోగ మేర్పడదు. ౨౬౯

— విశ్వామిత్రుఁడు బ్రాహ్మణ్యమును సాధించుట. —

ఆ॥ అవ్విధమున మఱియు నలఘువిశ్వామిత్రయమిప్రతిష్ఠితుండు నఖిలసిద్ధి
కరుఁడు నైనయట్టి గణనాథుఁ డుండెడి నాక్షేత్రమందు మానిసింహులార!"

ఆ॥ అనుడు శౌనకాదు "లార్య! యాగణనాథుఁ డెవ్విధమున నచట నేరుపడియె?
నెట్టి దతనిమహిమ? యిపుడు మాకు వచింపుమీ" యటన్న సూతుఁ డిట్టులనియె

సీ॥ చేతులయందుఁ దేసిచెవులుఁ దొండంబును మెప్పసంగంగ నేనుఁగుమొగము పెట్టి
పరశువిశిష్టమై పరగంగ రచియించి బాగుగా నాలుగు బాహువులను
గరమువినోదంబుగాఁ గనంబడుటకై యెక్కించి సంప్రీతి నెలుకమీఁదఁ
గుడుములు సుండ్రాళ్ళుఁ గొనకొని భక్షింప నఖిలసిద్ధిప్రదంబై రహింప
గట్టుపట్టి యొడలి మట్టిచే నొకబొమ్మ యానురుచుటయుఁ దొల్లి యగయు లేచి
బాగ కాసురునకు దైవతములకైన పోరఁజొచ్చి యిట్టు పోరె నౌర! ౨౭౨

వ॥ ఎదురునుంజేయని యుద్ధమొనరించి లెక్కలేని రక్కసుల యుక్కడంచుటయు క్షతవిక్షతసర్వాంగుండును రుధిరపరిప్లుతుండును దత్సంగ్రామరంగాధికారియు నగు శక్రుండు సంతసించి ౨౭౩

ఉ॥ "మానొక కీవు యుద్ధ మతిమాత్రము సల్పి యసంఖ్యదానవా
నీకము గూలఁద్రోసి గణనీయుఁడవైతి విభాస్య! కావునన్
నీకు సమస్తదేవతలు నిశ్చలభక్తిని బూజసేయుదు
రాకయుఁ గొంత విఘ్నములఁ గష్టములొందు తపించు భూప్రజల్. ౨౭౪

కం॥ కార్యారంభంబులనీ కార్యుఁడవని పూజసేయు నవ్వారల కో
యార్యకుమార! తత్తత్కార్యంబులు సిద్ధిఁబొందఁగల విఁక మీఁదన్" ౨౭౫

వ॥ అని బహుమానించి గౌరీశంకరపార్శ్వంబున వదలిపెట్టె. సర్వవిఘ్నవినాశార్థమై పూర్వము ధీమంతుఁడగు రోహితాశ్వుండు మార్కండేయమహామునింగూర్చి

కం॥ "భగవానుఁడ! జనులెల్లరుఁ దగుగతి శుభములయిగా చేయు ధర్మక్రియలం
దగపడియెడు విఘ్నంబులు సుగముగ నారబ్ధపూర్తి చూడకయుండన్ ౨౭౭

సీ॥ దేవతారాధనాదికములోఁ దంగూడి వర్తించునటువంటి వ్రతము గాని
తనువున ముదాపునం గూడ యథేచ్ఛమై మననీని వెనుక నియమంబు గాని
హృదయంబునకు నిత్య మేకాగ్రతఁ గూర్చి తనకార్యసిద్ధి యొనరించు తపము గాని
గోభూహిరణ్య రత్నాభరణాశ్వమహా నానాప్రకార దానంబు గాని
యున్నవానిపై ననుగ్రహమునుంచి గాని నాకతిశయము వాచంయమాగ్రగణ్య!
భక్తి సత్కృతాచరితమైన బ్రతికినంతకాల మెటువంటివిఘ్నము లగలుగకుండ"

వ॥ అని ప్రశ్నించుచున్న నతం డిట్లనియె. ౨౭౯

కం॥ "ఈవిషయంబున నీ కుర్వీశ్వర! కీర్తింతు సకలవిఘ్నవినాశం
బై వివిధపాపహరమగు శ్రీవిశ్వామిత్రమహానిచీర్ణవ్రతమున్. ౨౮౦

కం॥ విశ్వామిత్రుండని మును విశ్వఖ్యాతినివహించి విలసిల్లెనొకఁడీ
విశ్వంభరనుం దానొక యీశ్వరుఁడగు గాధిసుతుఁ డహీనగుణుండై. ౨౮౧

కం॥ మహనీయుఁడగు వసిష్ఠున కహితుండయ్యెను నతం డహా! యతఁ డతనిన్
మహిసుతుఁడని యనఁడందున బహుళంబగు వైర మెరుపడె నిరువురకున్"

వ॥ అనియిట్లు వచించుచుండ రోహితాశ్వుండు ౨౮౩

కం॥ "స్వయముగ బ్రహ్మదులెయెంతయు బ్రాహ్మణుఁడనఁగ నతనిఁ దానేలనఁడా
నయవిదుఁడైన వసిష్ఠుం? డయయో! యటువంటికచ్చ యతనికిఁ దగునే?"

వ॥ నావుడు మార్కండేయుండు వెండియు నిట్లనియె. ౨౮౪

తే॥ "క్షత్రియుఁడు పూర్వ మతఁడు-క్ష్మాభరంబు నూనియుండు చోకప్పుడు కాననమున
కరిగి వేఁటాడి క్షుత్పిపాసార్తుఁడగుచు నవ్వసిష్ఠునియాశ్రమం బాశ్రయింప ౨౮౫

ఆ॥ ప్రభువటంచెఱింగి జలముల కతనికిం గుడువఁబెట్టి యతఁడు గొప్పఁజేసెఁ-
గోరుదానినిచ్చు గో వొక్క డాత్మీయ మందిరంబునందు నుపటఁజేసి. ౨౮౬

తే॥ గాధిజుఁడు తత్ప్రభావంబు గాంచియపుడు "హయగజాదులనిచ్చెద నావుని"మ్మ
టంచుఁ బరిపరివిధముల నడిగియడిగి సామమున దానమునఁగూడ సాధ్యపడమి.

ఆ॥ అలుకఁ బెంచి యంత నద్దానిఁ బట్టించుకొని చనఁగ వసిష్ఠమునిని గాంచి
"యీమహీశ్వరునకు నిచ్చితో నీన" న్నటంచుఁ బ్రశ్న సేయ నాతఁ డప్పుడు
కం॥ "నేని న్నన్యుల కిత్తునె ? తానె బలాత్కారముగ నితఁడు గొంపోవఁగ
బూనినవాఁ డటు గావున దానికిఁ దగుపనియొనర్పఁ దలపడు మింకన్" ౯౦
తే॥ అనినవిని నందినీధేను వానృపాలబలముఁ గని యావలించుడు బయలువెడలె
వక్త్రముననుండి పొగ-లటుపైని భయదచుగుచు మంటలు లేచె-నేమనివచింతు ౯౧
సీ॥ విల్లమ్ములం దాల్చి వీరులై యనిఁ బల్చి పోరి వైరులఁ గూల్చు బోయవాండ్రు
వశ్యక్రియ ల్నేర్చి వ్యర్థత సమకూర్చి దాయలం దెగటార్చు కోయవాండ్రు
ముతకగోచులు పెట్టి మొలను లిక్కులు గట్టి యరుల నావల నెట్టు నెఱుకవాండ్రు
కత్తులు ధరియించి గడ్డము ల్సవరించి దురమున విహరించు తురకవాండ్రు
వేనవేలుగఁ దద్వక్త్రవివరమున జనించి యమకింకరులవలెఁ బెంచి యొడలు
"లేమిటికి మమ్ము సృజియించితి"కటంచు నేకముఖముగ నడుగ నా విట్టులనియె.
కం॥ ఈరాజభటులు బలిమిం గ్రూరత నను గట్టి పట్టుకొని చనుచుండన్
వేఱేమికలదు-తత్సంహారము సేయుండు మీర లందఱు నొకటై" ౯౩
కం॥ అనియి ట్లానతియిచ్చుచుఁ జని విశ్వామిత్రరాజసైన్యంబులతో
పనియొనరిచి వారలఁ బదిదినములలో మిగులకుండఁ దెగటార్చి రహో! ౯౪
కం॥ విశ్వామిత్రుఁడు కనుగొని యాశ్చర్యదమైనయట్టి యాబ్రహ్మబలం
బుశ్వాసంబులు విడిచి మహీశ్వర! యెల్లరును విన నహీనరవమునన్. ౯౫
ఉ॥ "ఇట్టిమహత్త్వ మేరుపడ నేనును నయ్యెద బ్రాహ్మణుండ-నా
పట్టికి మోయుమంచు మహిభారమునంతయు నంపపీఠపైఁ
బెట్టి సుపర్వకోటికిని బెట్టిదమౌ తప మాచరింతునిం-
కొట్టె యటు ల్పొనర్ప కెటులో వరియించిన నిశ్చయంబుగన్" ౯౬
ఆ॥ అని ప్రతిజ్ఞపట్టి యత్యంతభీకరంబైన తపము సేయఁబూనెఁ గాని
పడయఁజాలఁడయ్యె బ్రాహ్మణ్యమతఁ-డంత మానసంబు వెల్లనయ్యె-నకట. ౯౭
కం॥ పదపడి కైలాసంబున మదవతి హైమవతిఁ గూడి మనుచుండెడి యా
త్రిదశారాధ్యు మహేశ్వరు పదవనజములను భజించి బహుభక్తిమెయిన్. ౯౮
తే॥ "నేను బ్రహ్మత్వకాంక్షనై నీదుశిఖరిఁ దపము సేసెద-ఘోరమహాతపంబు
విఘ్నములు లేక పూర్తిగా వృషపతాక! నీవు రక్షింపు-శరణుఁ బొందితిని వచ్చి"
కం॥ నావుడు భగవానుండను - "నోవసుధానాథ! సిద్ధినొందునిమిత్తం
బీవు వినాయకపూజను గావింపుము-బ్రాహ్మణుఁడవు గాఁగల వంతన్" ౧౦౦

క॥ అనవుడు విశ్వామిత్రుం డనె— “ దేవా ! తద్విధంబు నానతియి-మ్మ
జుని మొదలు విఘ్న నాశంబున కాధారంబవు పూజయొనర్తుర్ ” ౯౦౧

కం॥ అనుటయు శివుఁ డనుఁ— “ పార్వతి కొనకొని మును నలుగుపెట్టుకొని రాలిన యా
మనుచేతఁ జేసె నొకబొమ్మను-దనయుఁ డటంచుఁ జెప్పి మతిఁ గ్రీడించెన్. ౯౦౨

సీ॥ గండ్రగొడ్డలిఁ దొట్టి కలకుటస్త్రాల్వెట్టి యొప్పారు నాల్గుబాహువులతోడ
వంధికలశతుల్య మంజుస్తనములచే రాజిల్లు దంతవక్త్రంబుతోడ
గప్పఁజేసినమాద్రిఁ గరము సన్నగనొప్పుఁ బరగుచుండెడి మహోదరముతోడఁ
జూచువారికిఁ జాలఁ జోద్యముం గలిగించు జతిమాత్రమైన దేహంబుతోడఁ
బొట్టిమోకాళ్ళతోడ నాబొమ్మఁ దీర్చి “ యిది సజీవంబు గానుండి యిపుడు నాకుఁ
బుత్రుఁడు గనుండ లోకులు పూజసలుపఁ గరుణ సేయుము” నా నేను గరము ప్రీతి.

తే॥ సృష్టిసూక్తము పఠియించు జీవసూక్తముం బఠించి స్పృశించుచు భూమిపాల!
ప్రాణములు వచ్చె నాతనప్రతిమ-కపుడు కట్టుపట్టినిగు తెచి నే నిట్టులంటి. ౯౦౪

ఆ॥ “ జీవసూక్తమహిమ దేవి ! నిర్మించితి నీభవత్కుమారు నేఁ జతుర్థి
నితఁడు నాగణముల కేలికర్తై గణనాథుఁడనఁబరంగు నీధరిత్రి. ౯౦౫

చం॥ చదువుచు జీవసూక్తమును జాన ! చతుర్థి నెవండు వీనికిన్
జెదరనిభక్తిఁ బూజనము సేయునొ వాఁడొనరించునట్టి బె
ట్టిదమగు నెల్లచెదములు తీవి సమాప్తములౌను విఘ్నముల్
మొదటికి నాశమొందఁ, శ్రుతిసూర్త్యుదయంబునఁ జేఁకటుల్వలెన్. ౯౦౬

శ్లో॥ “ నమో లంబోదరాయేతి నమో గణవిభో తథా
మహాంరధారిణే నిత్యం తథా పాశాంకుశాయచ
నమో మోదకభక్ష్యాయ నమో దంతైకధారిణే ” ౯౦౭

కం॥ అనుమంత్రంబులచేతను మును పూజయొనర్చి యంత మోదకములతో
డను నైవేద్యము నర్ఘ్యము ఘనముగ నర్పించి యువలఁ గడుభక్తిమెయిన్. ౯౦౮

కం॥ “ నేనొకశుభకార్యంబును బూని యొనర్చెదను శంభుపుత్రా ! కరుణన్
దాని సమాప్తముఁ జేయఁగ నా నిర్విఘ్నంబు గాఁగ”నని వేఁడి యటన్ ౯౦౯

తే॥ విత్తశాఠ్యములేకుండ విధియుతముగ శక్తికొలఁదిని మోదకసంయుతమగు
భోజనంబును బెట్టనా భూమిసురుల” కనుచు నిబ్భంగి నంబిక యగ్రమందు ౯౧౦

చం॥ పలికితి నేను బూర్వమునఁ బార్థివ ! దానికి సంతసించి యా
యలికులవేణి “నేఁటినుత యస్మదభీష్టసుతున్, వినాయకున్

దాలిత నిదేశ్రమంబుగను దోరపుభక్తిఁ జతుర్థిఁ గొల్చినన్
దొలఁగును విఘ్నసంచయము-తోడను గార్యములెల్ల నయ్యెడిన్. ౯౧౧

కం॥ గజవదనుని స్మరియించియొ భజియించియొ మొదలువెట్టు పనులన్నియు నే
గజిబిజి లేకుండనె వే విజయంబును గాంచు-నచటఁ వెలసెడి సిరియున్ " ౯౧౨

క॥ అనినోడి వేఁగాన నీవును జని గణపతిపూజసేయుము చవితి-నభీష్టం
బెనసెడి"నని పరమేశ్వరుఁ డనటు నుము నగాధితనయుఁ డాగణనాథున్. ౯౧౩

తే॥ తిథియుతంబుగఁ బూజించి విఘ్నవర్జితముగ నత్యంతఘోరమౌ తపమొనర్చి
పడసె బ్రాహ్మణ్యమును గానఁ బడమిఱేఁడ! కొలువుము వినాయకుఁ
[జతుర్థిఁ గోర్కెదీర. ౯౧౪

ఉ॥ పుత్రులఁగాం త్రపుత్రకులు భూరిధనంబును గాంత్రు నిర్ధనుల్
శత్రులగెల్తు రేలికలు శ్రద్ధ వినాయక దేవుఁ గొల్చినన్-
ధాత్రి నెవండు దేని మదిఁ దా స్మరియించి తదర్చ సేయునో
పుత్రక! వాఁడు దాని వెసఁ బొందు గిరీశుఁడు చెప్పినట్లుగన్. ౯౧౫

ఆ॥ అందగత్తెగామిఁ బ్రాణేశ్వరునిచేత వెడలఁగొట్టఁబడిన వెలఁది యీ గ
ణేశు పూజసేయ నెంతయు సౌభాగ్య మెనయఁగలదు ధారుణీశ! తాను. ౯౧౬

కం॥ ఎవఁడీయాఖ్యానము ప్రతిదివసము చదివియును వినియుఁ దెలిసికొనునో వై
భవయుతముగ వాఁడొనరుచు వివిధార్థములును ఫలించు-విఘ్నము లెడలున్. "

వ॥ అని మార్కండేయుండు రోహితాశ్వునకుఁ జెప్పెనని సూతుండు వాక్రుచ్చుటయు. ౯౧౭

గద్య


ఇది శ్రీమ జ్జగద్గురు గురుకరుణాకటాక్షసంప్రాప్తోభయభాషాపాండిత్య రసవత్కవిత్వ
నిధాన హారితసగోత్రోద్భవ లక్ష్మీనారాయణ పేరమాంబికా గర్భశుక్తి ముక్తాయ
మాన విద్వత్సభావిస్ఫురితావధానవిధాన జానపాటి పట్టాభిరామాభిధాన
సమాంధ్రీకృతంబగు శ్రీ స్కాందమహాపురాణాంతర్గత
నాగరఖండంబునం దష్టమాశ్వాసము.

తప్పుల పట్టీ.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౨	౭	చేయుచున్నట్టి	చేయునట్టి
౩	౧౫	జన్య	జన్మ
౬	౨౮	భ్రాతుండై	భ్రాంతుండై
౭	౩౨	యొనరించు	యొనరించు
		కొమ్మ	కొమ్మ
౧౪	౪	సేయు	సేయు
౧౭	౭	తుష్టాత్మ	తుష్టాత్మ
౧౮	౧౭	పాకశాస	భానుసూనుఁ
		మండు	డిప్డు
౧౯	౬	సహ్య	సాహ్య
౨౩	౬	యిట్ల	యిట్లు
౩౧	౧౪	తిగిగద	తిరిగద
౩౮	౨౬	జింతాముణి	జింతామణి
౪౩	౮	నాపాపహా	పాపాపహా
౪౩	౨౦	బింజలాపద	బింజలాపర
౫౧	౧౫	విస్పష్ట	విస్పష్ట
౫౫	౧౩	ఖ్యాలి	ఖ్యాతి
౫౫	౧౪	నమ్రి	నర్మ
౫౭	౭	టోము	ట్టోము
౫౭	౧౫	ఆరిగి	అరిగి
౬౧	౧౨	తదాకృష్ణ	తదాకృష్ట
౬౩	౨౯	స్పృహణీయ	స్పృహణీయ
౬౬	౨౪	త్యాజు	త్యాజ్య
౭౪	౪	పత	పర
౭౪	౧౦	షీ	చీ
౭౫	౧౯	రాఁక	రాదిఁక
౭౮	౨౧	తుడ	తుండ
౯౨	౧౨	చదువున్	చరువున్
౯౬	౨౨	క్రీడా	వ్రీడా
౯౭	౧౩	జహ్మ	జిహ్మ
౯౯	౧౪	తాపసియు	తాపసుఁడు
౧౦౩	౨	రౌగ్యం	రౌజ్యం
౧౧౪	౨	డాయుచు	డాయుచు
౧౧౪	౨౨	విపణ్ముల	విపణ్ణల
౧౨౬	౬	త్రీరిపింపు	తీరిపింపు
౧౩౩	౨౩	లంధీముఖా	లందీముఖా
౧౫౦	౨౭	సత్యేతరం	సత్యంబులగు
		బులైస్వాంతం	చుఁదత్స్వాంతం
౧౫౨	౧౪	పడి	పడ
౧౫౨	౧౦	తనయు	తనయు
౧౫౮	౨౮	యుద్గలం	యుగ్గలం
౧౫౯	౧౩	ముండడు	ముండదు
౧౫౯	౨౯	మజ్జ	మబ్బ
౧౬౦	౧	సెపుడు	సెపుడు
౧౬౦	౬	నియోజింప	నియోగింప
౧౬౧	౨౦	నిశాసంబు	నివాసంబు
౧౬౩	౮	జలాహానం	జలావగాహానం
౧౬౪	౧౪	పోఘుటు	పోవును
౧౬౪	౧౮	వాడు	వాదు
౧౬౫	౨౫	కొనును	కొనుమ
౧౬౬	౨౬	వివాహో	వివాహా
౧౬౭	౧౨	కటన్	కటిన్
౧౬౭	౧౫	దందము	చందము
౧౬౮	౨౨	దక్కు	దక్కు
౧౬౮	౨౬	బసుల్	బసుల్
౧౬౯	౧౮	నూన్పత	సూన్పత
౧౭౦	౧౭	కిల్లు	నిల్లు
౧౭౪	౨౩	మజ్జద్గురు	మజ్జగద్గురు
౧౭౭	౧	మహా	మహీ
౧౭౭	౨౧	నూత	నూతి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౧౭౮	౧౯	బ్రాహ్రా	బ్రాహ్మ
౧౭౯	౨	బ్రాహాణి	బ్రాహ్మణి
,,	౫	దివరి	రివరి
,,	౨౧	యెల్లెడఁ	యెల్లెడఁ
౧౮౦	౨౮	నత్త్రిలోక	దత్త్రిలోక
౧౮౧	౨౦	వారలో	వారల్
౧౮౨	౭	పెద్దపేరి లుంగు	పేరెలుంగు
,,	౧౭	యెట్లా	యెట్లో
౧౮౪	౧౧	యెటుల	యెటుల
,,	౧౪	నిశ్	నిశన్
౧౮౫	౨౪	తదనఁతర	తదనంతర
౧౮౬	౧౦	వసుచే	వసువుచే
,,	౨౦	వలికి	పలికి
౧౮౮	౨	నీపగిది	నీపగిది
౧౮౯	౧౮	సేతుని	సేతునని
౧౯౩	౭	దీర్ఘా	దీర్ఘా
౧౯౪	౭	తత్త్రీర	దత్త్రీర
,,	౧౭	దాయకమ్ములు	దాయకమ్ములు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౧౯౪	౨౮	పారము	పారము
౧౯౫	౫	వాడు	సాడు
౧౯౮	౯	నొసఁగన్	నొసఁగన్
౨౦౩	౧౨	త్మెట్టు	త్పెట్టు
౨౦౬	౧౯	నిఁటి	నింటి
౨౧౦	౩	బాదత్రికము	బారత్రికము
౨౧౫	౮	గేయమానుఁ	గీయమానుఁ
౨౧౭	౧౯	నింత	నంత
౨౨౨	౨౫	స్థానమెక్క	స్థానమొక్క
౨౨౪	౧౪	నానతెండు	నానతెంతు
౨౨౬	౧౪	సేనేల	సేనెల
౨౩౦	౨	రుత్సవ	నుత్సవ
౨౩౩	౩	డాహోటు	డౌహోటు
౨౩౯	౨౧	విహారములు ఉప్రచందలి	విహారియై యచటు రాజిలు
౨౪౦	౨౭	గోం	గోరి
౨౪౧	౧	సాపె	సాపై
౨౪౨	౨	సెలపం	సెలపెం
౨౫౦	౧౯	ద్వదకు	దత్వకు



చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

౭ బేలూరి రామన్న గుప్తగారు, సదాశివుని పేట
౯ రాయచూరి బండేరావుగారు, అయినాపురం.
౧౦ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి
౧౧ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం
౧౨ దండు గుండేరావుగారు, కరణము - ముసలాపురం
౧౩ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు - ముసలాపురం
౧౪ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట
౧౫ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల
౧౬ భాస్కరరాయని వెంకట రామయ్యగారు, వంగపల్లి
౧౭ నరసింహస్వామివారు, యాదగిరి
౧౮ బీరకాయల హనుమంతరావుగారు, రాయగిరి
౧౯ జూలూరి వెంకటరత్నముగారు, వకీలు, గుంటూరు
౨౦ మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి
౨౧ జానపాటి సుబ్రహ్మణ్యంగారు, ష్రిదరుగుమాస్తా, గురిజాల.
౨౨ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి దేశముఖుగార్లు-నారాయణపురం
౨౩ కవులూరి నరసింహారావుగారు, తాలూకా గుమాస్తా-నర్సారావుపేట
౨౪ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబినస్పెక్టరు, ప్రత్తిపాడు
౨౫ రావికొండ వెంకటరామయ్యగారు,యెనమదల
౨౬ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసుసబిన్‌స్పెక్టరు - గుంటూరు
౨౭ మండ చినవెంకయ్యగారు, దండమూడి.
౨౮ శ్యామాపంతుల గోపాలరావుగారు - హైదరాబాద్.
౨౯ కన్నయ్యగారిసంగయ్యగారు-ముసలాపురం
౩౦ చక్కిలం పాపయ్యగారు-ముసలాపురం
౩౧ తాళ్ళవెలిమె లింగన్న మొకద్దంగారు-గడిపెద్దాపురం
౩౨ కిషన్‌రావు దేశపాండ్యాగారు తాళ్లపల్లి
౩౩ సుబ్బారెడ్డి దేశముఖుగారు, క్షీరసాగరం.
౩౪ చివుకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు
౩౫ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము
౩౬ కాకిరాల రామచంద్రయ్యగారు, మముదాపురము
౩౭ లక్ష్మీనారాయణ గౌడు సెట్టిగారు, అందోలు
౩౮ ఇటికాల రాజేశ్వరరావుగారు - వకీలు కంభంమెట్టు
౩౯ వెలమకన్ని శోభనాద్రిరావుగారు - శోభనాద్రిగూడెం.
౪౦ తిరుమలవల్యాక్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లంగారు - శాతాపురం.
౪౧ కొండంభట్లగారి వెంకన్న గారు. గుమ్మడిదల
౪౨ వెంకటరాజయ్య, మక్తేదారు - సీతారాంపురం

అభినవసరస్వతి

సంపాదకుఁడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది, యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనము లును వ్యాసములును బ్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3—0—0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీశోద్ధారిణి [పూరి వీరభద్రకవి]	...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
3	కంసవధ నాటకము	...	0	8	0
4	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		0	4	0
5	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
6	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము)	...	0	2	0
7	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
8	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
9	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి)	...	0	4	0
10	సంగదోషము	...	0	3	0
11	అస్పృశ్యతానివారణ ఖండనము(మల్లాది రామకృష్ణచయనులుగారు)		0	8	0
12	వత్సలనీతిశతకము	...	0	1	0
13	శివానందలహరి (తంగెడ. రామకృష్ణకవి)	...	0	4	0
14	నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)		0	3	0
15	పశ్యాంపుశ్యాం	...	0	2	0
16	పశ్యశబ్దవిచారము	...	0	2	0
17	పురశ్చరణము	...	0	2	0
18	శంతనురాజచరిత్ర	...	0	14	0
19	వర్ణవ్యవస్థ	...	0	4	0
20	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
21	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
22	అభినవశాకుంతల నాటకము	...	0	8	0
23	సూతసంహిత-ఆంధ్రము	...	2	0	0
24	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)		1	0	0
25	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
26	భారతీయప్రబోధము (పిసుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
27	ధర్మనిర్ణయము.		0	4	0
28	భారతకథాతత్త్వనిర్ణయము(మల్లాదిరామకృష్ణవిద్వచ్చయనులుగారు)		0	4	0

అభినవసరస్వతీకార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరు జిల్లా.